


# మనం

చిత్తూరు । తిరుపతి

బుధవారం 4 మార్చి 2026

4 పేజీలు





## చంద్ర గ్రహణం కారణంగా

# శ్రీవారి ఆలయం మూత





- టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

తిరుమల, మార్చి 03,మనం న్యూస్:చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేసినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు.ఆలయ ద్వారాలు మూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యూలైన్ లో ఉన్న ప్రతి భక్తుడికి దర్శనం చేయించి అనంతరం ఆలయ ద్వారాలు మూసివేసినట్లు చెప్పారు. ఆలయ మూత సమయంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు కూడా మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు అన్ని చోట్ల పులిహోర ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. సాయంత్రం ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం అనంతరం భక్తులను క్యూలైన్లలోకి అనుమతిసామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సంప్రదాయాలకు భిన్నంగా గ్రహణానికీ తెరిచే దేవాలయం

- శ్రీకాళహస్తీశ్వర దేవాలయం
- గ్రహ సమయంలో పోటెత్తిన భక్తులు
- శాంతి అభిషేకాలలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు






శ్రీకాళహస్తి, మార్చి 03,మనం న్యూస్: గ్రహణం ఉందంటే చాలు, కాశీ నుంచి రామేశ్వరం దాకా దేవాలయాలన్నీ మూతపడతాయి. కానీ ఆ ఒక్క క్షేత్రం మాత్రం గ్రహణానికే సవాల్ విసురుతోంది. గ్రహణ కాలంలోనూ ముక్కంటి దర్శ నం ఇచ్చే అద్భుత క్షేత్రం.. రాహు కేతువుల నిలయం శ్రీకాళహస్తి. అసలు గ్రహణ సమయం లోనూ ఈ ఆలయం ఎందుకు తెరిచి ఉంటుంది? అనేది తెలుసుకుందాం..సాధారణంగా గ్రహణం వచ్చిందంటే చాలు.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయా లన్నీ మూతపడతాయి. గ్రహణ సమయానికి కనీసం 6 గంటల ముందే ద్వారాలు మూసివేసి, గ్రహణం విడిచిన తర్వాత సంప్రోక్షణ చేసి మళ్ళీ తెరుస్తారు. కానీ ఈ సంప్రదాయానికి భిన్నంగా, గ్రహణ గండాలకు అతీత క్షేత్రంగా విరాజిల్లుతోంది తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. చంద్ర గ్రహణం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఆలయాలు మూతపడినా, శ్రీకాళహస్తీశ్వర ఆలయం మాత్రం భక్తుల కోసం యథావిధిగా తెరిచే ఉం టుంది. రాహు–కేతు క్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయంలో గ్రహణ ప్రభావం ఉండదని పురాణాలు చెబుతు న్నాయి. అందుకే గ్రహణ కాలంలోనూ ఇక్కడ స్వామి, అమ్మవార్లకు నిత్య పూజలు, అభిషేకాలు నిరా టంకంగా కొనసాగుతాయి.స్వామి వారు ఈ క్షేత్రంలో వాయులింగ స్వరూపుడై నవగ్రహ చట్రాన్ని ధరించి ఉంటాడు అందుకే ఆయన్ను గ్రహాలకు అధిపతిగా పూజింపబడతాడు.అమ్మవారి పేరు 'జ్ఞానప్రసూనాంబిక' అంటే"జ్ఞానాన్ని పుష్పాల్లా పంచే తల్లి" అనే అర్థం.పఠనము, విద్య, అభివృద్ధి, బుద్ధి, కళలలో రాణించాలనుకునే వారు ఆమెను ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. వాయు లింగం శివుని ప్రాణప్రతిష్ఠగా భావిస్తా రు.ఆ ప్రాణానికి శక్తిరూపం అమ్మవారే.అందుకే శ్రీకాళహస్తిలో అమ్మవారిని దర్శించడం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు.

### ప్రత్యేక గ్రహణకాల శాంతి అభిషేకాలు

మంగళవారం చంద్ర గ్రహణం నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రహణం మధ్యాహ్నం 3:20 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 6:47 గంటలకు ముగియనుంది. గ్రహణ కాల సమయంలోనే స్వామి, అమ్మవార్లకు గ్రహణకాల శాంతి అభిషేకాలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. గ్రహణ సమయంలో ముక్కంటిని దర్శించుకుంటే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే ఈ సమయంలో భక్తులు భారీగా ఆలయానికి పోటెత్తుతారు.

### భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



గ్రహణ కాలంలో రాహు–కేతు దోష నివారణ పూజలు చేసుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లోకమంతా గ్రహణ నియమాలను పాటిస్తూ ఇళ్లకే పరిమితమైనా.. శ్రీకాళహస్తిలో మాత్రం భక్తి పారవశ్యం వెల్లివిరుస్తోంది. గ్రహణ సమయంలోనూ ముక్కంటి దర్శనం కల్పించడం శ్రీకాళహస్తి క్షేత్రానికే దక్కిన అరుదైన గౌరవం. గ్రహణ గండాలను హరించే ఆ పరమశివుని చెంత భక్తులు తన్మయత్వంలో మునిగిపోతున్నారు.

## హలో బీసీ చలో తిరుపతి కార్యక్రమానికి అతిధులకు ఆహ్వానం





బీసీ నాయకులకు స్వాగత సన్మానం

తిరుపతి మార్చ్ 3 మనం న్యూస్ : తిరుపతిలో నేడు జరుగునున్న హలో బీసీ చలో తిరుపతి కార్యక్రమానికి అతిధులుగా విచ్చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు లకు తిరుపతికి చెందిన బీసీ నాయకులు ఆ సంఘం రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి జగన్నాథం స్వాగత సన్మానాలు ఏర్పాటు చేశారు. మంగళవారం తిరుపతికి విచ్చేసిన బీసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు అలాగే రాష్ట్ర అధ్యక్షులకు స్థానిక బీసీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం స్వాగతం శుభాకాంక్షలు పనికి దుశాల వాళ్ళతో సన్మానించి రాధాకృష్ణ ఏమంటాను అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ తిరుపతిలో జరుగుతున్న బీసీ సంక్షేమ సంఘం పాటు చేసిన హలో బిసి చలో తిరుపతి సభకు విచ్చేస్తున్నటువంటి నాయకులకు స్వాగతాల పలికి నేడు జరగనున్న కార్యక్రమంలో బీసీల అభివృద్ధికై అలాగే చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కోసం బీసీ ల ఉన్నత విద్యల కోసం భార్యాభివృద్ధికి పాటుపడుతున్నటువంటి సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నేడు జరగనున్న సమావేశంలో ప్రతి ఒక్కరూ వారి సమస్యలను తెలియజేస్తూ అలాగే పరిసర ప్రాంతాలలోని బీసీ నాయకుల సమస్యలను తెలియజేసి బీసీల అభివృద్ధికై నాయకులు తమ వంతు బాధ్యతగా నేడు ఈ సమావేశంలో పాల్గొని వ్యవహరించాలని పిలుపునిస్తున్న అన్నారు . అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి జనాభా దామాషా లెక్కలలో జన గణ మనతోపాటు కులగలను పాటిస్తూ బీసీల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఇందుమూలంగా తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు .




## 4న జర్నలిస్టుల 'చలో విజయవాడ'ను విజయవంతం చేయండి

- ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, ఆంజనేయులు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎపిబిజెఎ) సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 4న చేపట్టిన 'జర్నలిస్టుల చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ .వెంకట్రావు, జి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా 4వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్క్ వద్ద నుండి భారీ ప్రదర్శన ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రదర్శన బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగుతుందని పేర్కొన్నారు. అనంతరం కళాక్షేత్రంలో సభ జరుగుతుందని, ఈ సభలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరునెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, ఆరోగ్యబీమా అమలులో జాప్యాన్ని నివారించాలని, సమాచార శాఖను బలోపేతం చేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక ప్రచురణను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్ టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, జిల్లా నాయకులు జె.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా హోలీ వేడుకలు

పలమనేరు రోడ్డులోని దొడ్డిపల్లి సమీపంలోని ఆయిమతాజీ ఆలయంలో వికోట పట్టణంలోని సిర్వి సమాజ్ సభ్యులు కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు.చెడుపై మంచికి గుర్తుగా భారతీయ సనాతన ధర్మంలో ఎంతో గొప్పగా జరుపుకునే హోలికా దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచే రాజస్థాన్ తదితర ఉత్తర భారతీయ పద్ధతుల ప్రకారం అందరూ రంగులు చల్లుకుని ఆనందభరిత వాతావరణంలో హోలీని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై షేక్ షావలి పాల్గొని పండుగ సంబరాలను వారితో ఉత్సాహంగా తిలకించారు.ఈ కార్యక్రమంలో సిర్వి సమాజ్ సభ్యులు , ఆయిమాతాజీ ఆలయ సభ్యులు , లాబూరామ్, పునారం, బాబాలాల్ రాథోడ్, చెనారం, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ లో విదేశీ ప్రకంపనలు

- భవిష్యత్ కు చెడు సంకేతాలు.. తస్మాత్ జాగ్రత్త

ఇరాన్ సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ హత్య అనంతరం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఆకస్మిక నిరసనలు జరిగినట్లు సమాచారం. కాశ్మీర్ నుంచి ముంబై, చెన్నై, హైదరాబాద్, లక్నో వరకు పలు నగరాల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. వేలాది కిలో మీటర్ల దూరంలో జరిగిన ఒక విదేశీ ఘటనకు సంబంధించి దేశంలోని కొన్ని వర్గాలు వీధుల్లోకి రావడం దేశ అంతర్గత భద్రత, స్థిరత్వంపై చర్చకు దారి తీసింది. అంత ర్జాతీయ మత, రాజకీయ భావజాలాలకు అనుసంధానమైన సమూహ ఆలోచనలు జాతీయ సరిహద్దులను దాటి ప్రభావం చూపుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశ జనాభాలోని ఒక వర్గం మధ్యప్రాచ్య రాజకీయ, మత సంఘటనలకు తీవ్రం గా




స్పందించడం దేశ ఐక్యత, సమగ్రతపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో, దేశంలో జరిగిన కొన్ని దుర్ఘటనలపై ఇటువంటి విస్తృత నిరసనలు కనిపించకపోవడం పై కూడా చర్చ జరుగుతోంది.విమర్శకుల అభిప్రా యం ప్రకారం, వివిధ సంఘటనలపై స్పందనలో ఏకరూపత లేకపోవడం సామాజి క సమతౌల్యానికి సవాల్ కావచ్చు. ఒక వర్గానికి సంబంధించిన సంఘటనలపై తీవ్ర స్పందన, మరొక వర్గానికి సంబంధించిన ఘటనలపై మౌనం ఈ వైఖరి సమా జంలో విభజనలకు దారితీయవచ్చని వారు సూచిస్తున్నారు.సమాజంలో సమాన సాను భూతి, చట్టపరమైన విధానాల పట్ల నిబద్ధత, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం పెంపొందించడం ద్వారానే దేశ ఐక్యతను కాపాడుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### కేంద్ర ప్రభుత్వం అమలు చేసే
# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయండి ...

- ప్రజా సంక్షేమానికి బాటలు వేయండి
- దేశాభివృద్ధిలో భాగస్వామ్యులవ్వండి
- పాత్రికేయులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు





(చిత్తూరు, మార్చి 3 మనం న్యూస్):కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం గ్రామీణ ప్రజలకు తెలియ జేయవలసిన బాధ్యత మీడియా రంగంపై ఉన్నదనిచిత్తూరు ఎంపి దుగ్గిమల్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణంలోని హోటల్ ప్రభ ఇన్ నందుకేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో PIB సంస్థ విజయవాడ ఆధ్వర్యంలో "వార్తాలాప్ – మీడియా వర్క్షాపు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఐబి డైరెక్టర్ సురేష్ కుమార్, ఎల్ డి ఎం హరీష్ కుమార్, జిల్లా DWMA పిడి రవికుమార్, రాష్ట్ర VB-G RAM G యాక్ట్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సరైన సమాచారం చేరినప్పుడే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయి" అని అన్నారు. గ్రామీణ స్థాయిలో పథకాల అవగాహన పెంచేందుకు జర్నలిస్టులు ముందుండాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసి ప్రతి సంక్షేమ కార్యక్రమాలు అమల లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని బాధ్యతగా అమలు చేయుచున్నావని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40 శాతంతో అమలలో గ్రామీణ ఆర్థిక జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని తెలిపారు, యువతకు, రైతులకు, మహిళలకు, వైద్యరంగం, విద్యారంగం, గృహం నిర్మాణంలో, కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేయుచున్నదని తెలిపారు. VB-G RAM-G అనేది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించేం దుకు, మౌలిక వసతులను బలోపేతం చేయేందుకు రూపొందించిన సమగ్ర చట్టం. ఇది పూర్వపు ఉపాధి హామీ విధానాలను మరింత విస్తరించి, గ్రామీణాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి పెరిగిన ఉపాధి రోజులు అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర VB-G RAM G ప్రతినిధి గోపీచంద్ మాట్లాడుతూనీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రహదారుల నిర్మాణంవ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు మద్దతుమ హిళల ఉపాధి భాగస్వామ్యాన్ని పెంపుడిజిటల్ పర్యవేక్షణ, బయోమెట్రిక్ హాజరు విధానంగ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళికలు రూపొందింపుజియోట్యాగింగ్, ఆన్ లైన్ మానిటరింగ్ వ్యవస్థసామాజిక ఆడిట్ ద్వారా పారదర్శకత

నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు వేతనాల జమ, "VB-G RAM-G ద్వారా ఉపాధి హామీతో పాటు స్థిరమైన గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణం జరుగుతుంది. ఇది 'వికసిత భారత్ 2047' లక్ష్యానికి దోహదం చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం కారణంగ కాణిపాక ఆలయం మూసివేత

- పుబ్బ నక్షత్రంలో ఈ గ్రహణం సంభవించును!
- ఈవో పెంచల కిషోర్!

పూతలపట్టు కాణిపాకం మార్చి 3 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన ఆలయాన్ని మంగళవారం చంద్రగ్రహణం కారణంగా గుడిని మూసివే స్తున్నట్లు కాణిపాక ఆలయ ఈవో పెంచల కిషోర్తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుబ్బ నక్షత్రంలో ఈ గ్రహణం సంభవిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగా మంగళవారం ఉదయం చంద్రగ్రహణం సందర్భంగా 6.25 గంటల నిమిషాలకు గుడి తలుపులు మూసివేస్తున్నట్లు తెలియజేశారు సాయంత్రం 6.30 నిమిషాలకు ఏకాంత సేవ శుద్ధి పున్నమి కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు బుధవారం యధావిధిగా నాలుగు గంటలకు ఉదయం సుప్రభాతం అభిషేకం సంపూర్ణ దర్శనం అందుబాటులోకి వస్తుందని అని తెలియజేశారు గ్రహణం పూర్ణ అవగాహన చేసి అన్ని సేవలు మంగళవారం రద్దు చేస్తున్నట్లు తెలిపారు ఆయనతోపాటు దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ చంద్రుడు చితి జయము పైకి వచ్చు సరికి పాచికం గా చంద్రగ్రహణం విడుపు మాత్రమే కనిపించని తెలిపారు ఈశాన్య దిక్కులో మోక్షం కనిపించను స్వల్ప గ్రహణం మాత్రమే సంభవిస్తున్నట్లు తెలియజేశారు చంద్రోదయమైన తరువాత కేవలం 27 నిమిషాల మాత్రమే కనిపించే అవకాశం ఉందని ఆయన తెలియ జేశారు కార్యక్రమంలోఏ ఏ ఓ. రవీంద్రబాబు కోదండపాణి రవి హెడ్ గార్డ్వినాయక ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు

## మానవ ఆలోచన ప్రతిబింబించే కథాంశంతో ,ది బ్రెయిన్, సినిమాఉంటుంది

- కాణిపాకంలో 'ది బ్రెయిన్' చిత్రబృందం సందడి సినీ నిర్మాత



జయచంద్ర :పూతలపట్టు కాణిపాకం మార్చి 3 మనం న్యూస్: మానవ ఆలోచనప్రతిబింబించే విధంగా ది బ్రెయిన్ సినిమా ఉంటుందని ఈ సినిమా సూపర్ డూపర్ గా హిట్ అవుతుంది అని నిర్మాత జయచంద్ర తెలిపారుచిత్తూరు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 'ది బ్రెయిన్' సినిమా బృందం సోమవారం సాయంత్రంభక్తి సందడి చేసింది. స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న చిత్రయూనిట్ కు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందించారు.ఎల్లూరి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అజయ్ హీరోగా, తన్విక హీరోయిన్ గా నటిస్తున్నారు. నిర్మాతగా జయచంద్ర, సహ నిర్మాతగా ఉమాశంకర్, ముఖ్య పాత్రధారులుగా దివ్య, సారిక చరణ్ లు వ్యవహరి స్తున్నారు, హీరో అజయ్ కుమార్ ఆర్కే నాయుడు నటిస్తున్నారు. మానవ ఆలోచన విధానం వల్ల జరిగే పరిణామాలను ప్రతిబింబించే కథాంశంతో ఈ సినిమా రూపొందిందని, ప్రతి ఒక్కరిలో ఆలోచన రేకెత్తించే విధంగా ఉంటుందని చిత్రబృందం తెలిపింది.షూటింగ్ పూర్తైందని, మే 2026లో చిత్రం విడుదలయ్యే అవకాశముందని వెల్లడించారు. స్వామివారి ఆశీస్సులతో సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వరదరాజస్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి పూజ



పూతలపట్టు మార్చి 3 మనం న్యూస్: శ్రీదేవి భూదేవి సమేత మంగళవారం పూతలపట్టు వరదరాజులస్వామి దేవాలయం నందు సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది సాయంత్రం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకి మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయం చేరుకుని సత్యనారాయణ స్వామి వ్రతం చేపట్టారు సత్యనారాయణ స్వామిని అర్చకులు నరసింహులు వివిధ రకాల పూలలతో కనుల విందుగాఅందంగా అలంకరణ చేశారు చుట్టుపక్కల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు నరసింహులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు

## తాగునీటిసమస్యనుపరిష్కరించిన పాలకూరసర్పంచ్



పూతలపట్టు మార్చి 3 మనం న్యూస్:గోపాల కృష్ణాపురం నందు పాలకూర సర్పంచ్ రాజశేఖర్ నాయుడు తాగునీటి సమస్యను పరిష్కరించారు ఆయన్ని గ్రామస్తులంతా అభినందించారు పూతలపట్టు మండలం పాలకూరు పంచాయితీ గోపాల్ కృష్ణాపురంలో సర్పంచ్ రాజశేఖర్ నాయుడు , ఎక్స్ హెల్త్ ఆఫీసర్ తాగునీటి కోసం గోపాల్ కృష్ణాపురంలో బోరు వేయడం జరిగింది మండల నిధులతో సర్పంచి ఎంతో కృషి చేసి గ్రామస్తులకి సహాయం చేశారు పంచాయతీ అభివృద్ధి కోసం సొంత నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్న రాజశేఖర్ నాయుడుని పంచాయితీ ప్రజలు అభినందించారు .గోపాల్ కృష్ణాపురంలో బోరు వేయడంతో గ్రామస్తులంతా సర్పంచ్ సహాయం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు

## బీసీల ఐక్యతను చాటుదాం..!

- "హలో బిసి చలో తిరుపతి"
- ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 3 మనం న్యూస్ : తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాలలోని బీసీలను కలుపుకొని,బీసీ కులాల అన్నిటిని ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "హలో బిసి చలో తిరుపతి"కార్యక్రమం తిరుచానూర్ రోడ్డు లోని తాజ్ హోటల్ ప్రక్కన ట్వింకిల్ హోం స్టే వద్ద మీటింగ్ హాలు నందు నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్ – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం విజయవంతంగా నిర్వహించుకుందా మని పిలుపునిచ్చారు . మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు.ఈ కార్యక్రమం వై నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2:30 వరకు జరుగుతుం దని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూకాలమ్మ, హాజరుకానున్నారని పేర్కొన్నారు.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని,రాజకీయపరంగా కొన్ని హక్కులు,సంస్కరణలు వచ్చాయని అన్నారు. జనాభా ప్రతిప దికన స్థానిక ఎన్నికలకు ముందు కులగణన చేసిన తర్వాత రాజకీయంగా సీట్లు కేటాయించాలని కోరారు.మహిళా బిల్లు,బీసీ ఉద్యోగులకు రాజకీయ రిజర్వేషన్లు,బీసీ రక్షణ చట్టం, వంటి కార్యక్రమాలకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ కి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని,లేని పక్షంలో గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత బీసీ కులాలు విడిపోయాయని,వారం దరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి,ఆర్థికంగా రాజకీయంగా తోడ్పాటును అందించడానికి,అలోబిసి చలో తిరుపతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్ర మానికి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని,బిసి కులాలు,మహిళలు, విద్యార్థులు,అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం,జిల్లా అధ్యక్షులు అమర్నాథ్,రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల ట్రెండ్ లైసెన్స్ వసూళ్లపై డ్రైవ్

- ట్రెండ్ లైసెన్స్ వసూలు వెంటనే చెల్లించాలి
- మండలం ఎంపీడీవో పురుషోత్తం



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి3: వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం గ్రామ పంచాయతీలో జరుగుతున్న దుకాణాల ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల డ్రైవ్ ను ఎంపీడీఓ పురుషోత్తం, పరిశీలించడం జరిగింది. ఈ సంధర్బంగా ఎంపిడిఓ పురుషోత్తం,మాట్లా డుతూ దుకాణదారులు అంధరు గ్రామ పంచాయతీకి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వెంటనే చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా సూచించడం జరిగింది. పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరు దుకాణాల ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్ళు, సంత వేలం వసూళ్ళు, చేపల చెరువుల వేలం వసూళ్లు, కుళాయి ఫీజు వసూళ్ళు మరియు ఇతర పన్నేతరాల వసూళ్లు వెంటనే పూర్తి చేయవలసిందిగా ఆధేసించడమైనది. ఈ కార్యక్రమంలో పచ్చికాపల్లం గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి వెంకటేసు, డిజిటల్ అసిస్టెంట్ అఖిల్ తదితరులు పాల్గోనడం జరిగింది.

## మంగళవారం మెడికల్ క్యాంపు మరియు రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు





- మహిళా దినోత్సవ వారోత్సవాలలో బాగంగా చిత్తూరు జిల్లా పోలీసులు నిర్వహించారు



(చిత్తూరు,మార్చ్3,మనం న్యూస్):-"మహిళా దినోత్సవ వారోత్సవాలు" ఘనంగా నిర్వహిస్తున్న చిత్తూరు జిల్లా పోలీసులుమహిళా దినోత్సవ వారోత్సవాలలో బాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, IPS ఆదేశాల మేరకు మంగళవారం పట్టణములోని పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ మరియు శ్వేద బ్యారక్ నందు మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు మరియు మహిళలకు మెడికల్ క్యాంపు మరియు రక్తదానం సిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ హెల్త్ క్యాంపు "అపోలో" హాస్పిటల్, వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ నందు నిర్వహించిన ఈ హెల్త్ చెకప్ క్యాంపు నందు పోలీసు ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాల యందు 35 సంవత్సరాలు పైబడిన 150 మంది మహిళలకు ఉచితంగా డయాబెటిస్, ఆర్తోపెడిక్, డెంటల్ మరియు గైనకాలజీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం – మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి, మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యమే అసలైన సంపద. వ్యక్తిగత, కుటుంబ, సమాజ అభివృద్ధికి మహిళల ఆరోగ్యం ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు తమ బాధ్యతల నడుమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సాధారణం. అయితే, ఆరోగ్య సమస్యలు ఎదురైన తరువాత కంటే, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. మొదటి ప్రాధాన్యత మీ ఆరోగ్యానికే ఇవ్వండి. రోజువారీ జీవనశైలిలో సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత, తగినంత విశ్రాంతి ఎంతో ముఖ్యం. ఆరోగ్యం అంటే శరీర దృఢత, ఉల్లాసం, సమతుల్యత. కేవలం బరువు తగ్గడమే ఆరోగ్యంగా ఉండడమని భావించకూడదు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా జీవన విధానాన్ని అవలంబించాలని తెలిపారు.ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ శ్రీ దేవదాస్ గారు మాట్లాడుతూ... సేవా దృక్పథంతో పోలీసు ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాల మహిళలకు ఉచిత హెల్త్ చెకప్ పరీక్షలు నిర్వహించడానికి సమ్మతించిన అపోలో ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తోందని, ఆ కార్యక్రమంలో భాగంగానే ఈ హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా, ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం (Blood Donation Camp) కూడా నిర్వహించబడింది. పోలీసు సిబ్బంది మరియు ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు. రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తం మరొకరి ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డి.ఎస్పీలు శ్రీ చిన్ని కృష్ణ, శ్రీ మహబూబ్ బాష, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాస రావు, 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ నెట్టికంటయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ నిత్యబాబు, ఆర్.ఐ.లు శ్రీ చంద్రశేఖర్, శ్రీ సుధాకర్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. శ్రీ శివశంకర్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ జిలాని బాష, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాగతి పంచాయతీ పలగార్లపల్లి-చెరువులో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.



చౌడేపల్లి మార్చి 3మనం న్యూస్.: చెరువులో పడి ఓ వ్యక్తి అనుమానాతస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథల మేరకు... మండలంలోని కాటిపేరు పంచాయతీ పలగార్లపల్లికి చెందిన వెంకటరమణ 48 వ్యవసాయ కూలీల జీవిస్తున్నాడు ఈ క్రమంలో గత రెండు రోజుల నుంచి కనిపించకుండా పోయాడు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ప్రయోజనం లేకపోయింది కాగా మంగళవారం సాయంత్రం పలగార్లపల్లి షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లే మార్గంలో గల ఒక చెరువులో శవమై తేలాడు గుర్తించిన స్థానికులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## ఎర్పేడులో జనసేన "ఉద్యమి" నమోదుకు ప్రజల స్పందన

▪ ముందంజలో జనసేన పార్టీ

శ్రీకాళహస్తి రూరల్, మార్చి03,మనం న్యూస్: జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పేడు పట్టణంలో జరిగిన "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్ రామిశెట్టి సహా మండల జనసైనికులు పాల్గొన్నారు. జనసేన పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉద్యమిగా చేరే వారికి పార్టీ గుర్తింపు, గౌరవం, కమిటీల్లో బాధ్యతలు, నాయకత్వ శిక్షణ, భవిష్యత్తులో నాయకులుగా ఎదిగే అవకాశాలతో పాటు రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కుటుంబానికి భరోసా లభిస్తుందని నాయకులు తెలిపారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 10 వరకు ఉద్యమి సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




శ్రీకాళహస్తి, మార్చి 03,మనం న్యూస్: అరచేత్తో సూర్యున్ని..అరెస్టులతో అంగన్వాడీ ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా అమరావతిలో శాంతియుత ధర్నా చేస్తున్న అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, ఎఐటియూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. పలువురు అంగన్వాడి నేతలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ మహిళలపై దాడి అమానుష చర్యలు

▪ అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, మార్చి 03,మనం న్యూస్: వైజాగ్ లో వేతనాల పెంపుకై జరుగుతున్న కార్యక్రమంలో అమానుషంగా అంగన్వాడీ మహిళలపై కూటమి ప్రభుత్వం అంగన్వాడీ మహిళలపై దాడులు జరిపించింది ఈ దాడులను శ్రీకాళహస్తి వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తీవ్రంగా ఖండించినారు. అదేవిధంగా అంగన్వాడీ మహిళలకు వైయస్సార్సీపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా, వెంకటరత్నం కల్పనా,వసంత, వాణి,సౌజన్య, పుష్ప, సక్కుబాయి,మరియు పట్టణ ప్రముఖులు కంట ఉదయ్ కుమార్, మరియు అంగన్వాడి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీకై దశల వారి పోరాటానికి యూటీఎఫ్ పిలుపు



మదనపల్లె, మార్చి 03,మనం న్యూస్: యూటీఎఫ్ 12వ పీఆర్సీ నియమించకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ తెలిపారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుండి పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీసం పిఆర్సి చైర్మన్ను ఇప్పటికీ నియమించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా పిఆర్సి కమిషన్ను నియమిస్తానని హామీ ఇచ్చి మర్చిపోవడం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏ పాటిదో తేటతెల్లమయిందని వాపోయారు.బడ్జెట్లో కూడా పీఆర్సీ, డీఏ బకాయిలపై ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మార్చి 24న నియోజకవర్గ స్థాయిలో నిరాహారదీక్షలు, ఏప్రిల్ 1,2న జిల్లా కలెక్టరేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు, ఏప్రిల్ 15 నుండి 19 వరకు విజయవాడలో రాష్ట్రస్థాయి నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికీ స్పందన రాకపోతే ఏప్రిల్ 28న వేలాది మంది ఉద్యోగులతో చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. పిఆర్సి మరియు పెండింగ్ బకాయిల కొరకు యుటిఎఫ్ చేపట్టిన దశల వారి పోరాటానికి ఉద్యోగ ఉపాధ్యాయులు మద్దతుగా పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే హేమలత, జిల్లా సహాధ్యక్షులు రవి ప్రకాష్,జిల్లా కోశాధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, ఆదినారాయణ, ఆనందరెడ్డి,మహదేవయ్య, అక్రమ భాష, దావుద్దీన్, విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ నాయుడు మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా హోలీ పండుగ




మదనపల్లె, మార్చి 03,మనం న్యూస్:చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పట్నం గిరిజం మాల్ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి సుబ్రహ్మణ్యం జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి ఉపాధ్యాయులు మరియు చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమం లోని వృదులు ఆనంద కరంగా కేరింతలతో రంగులతో హోలీ పండుగను నిర్వహించారు.కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించడమే హోలీ పండుగకు నిర్వచనం ఇది వసంత రుతువులో పౌర్ణమి రోజున వస్తుంది అతి భయంకరమైన రాక్షసి హోలీకా దేవిని వధించిన రోజు ప్రజలు ఆనందకరంగా జరుపుకుంటారు ఈ హోలీ పండుగను అని కొనియాడారు అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్ని మతాలవారు భారతదేశంలో అంగరంగ వైభవంగా రంగులతో హోలీ పండుగను నిర్వహిస్తారు తరువాత పిల్లలందరూ రంగులను ముఖలకు పూసుకుని ఆనందకరంగా హోలీ పండుగ శుభాకాంక్షలు దాతలకు మదనపల్లి పుర ప్రజలందరికీ తెలియజేశారు

## వైకాపా పార్టీ తమ రాజకీయ లబ్ది కోసం సోషల్ మీడియాలో టిడిపి కి చెందిన ప్రముఖులపై నీచ రాజకీయాలు దారుణం

▪ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారిగురువారెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి03,మనం న్యూస్: వైకాపా పార్టీ తమ రాజకీయ లాభం కోసం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడి, కక్షసాధింపులలో భాగంగా టిడిపి ప్రముఖులపై డీప్ ఫేక్ వీడియోలను ఉపయోగించి వారి వ్యక్తిత్వాలను దెబ్బతీసే నీచ రాజకీయాలు చేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. టిటిడి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రోజునుంచే ఆయన పారదర్శకత, నిబద్ధత, తిరుమల పవిత్రత పరిరక్షణ, భక్తుల సౌకర్యాల పెంపు, గత పాలనలో జరిగిన అవినీతిని వెలికితీసే చర్యల కారణంగా కొన్ని వర్గాలు ఆయనపై నిరంతరం విమర్శలు చేస్తూ వచ్చాయి. తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంలో సిబిఐ ఛార్జ్ షీట్, నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ ను ఏర్పాటు చేయడం తదితర పరిణామాలతో తమ పాపాలు బయటపడతాయనే భయంతో ఆయన ప్రతిష్టను దెబ్బతీయడానికి డీప్ ఫేక్ వీడియోలద్వారా దుష్ప్రచారానికి దిగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, రాజకీయాల్లో హుందాతనం అవసరమని,వ్యక్తిగత దాడులు చేసి ఎవరి విశ్వసనీయతను దెబ్బతీయలేరని చెప్పారు.

## ఇరాన్ పై దాడి ని వెంటనే నిలిపివేయాలి

▪ శాంతి సంఘీభావ సంఘం నిరసన

మదనపల్లె, మార్చి 03,మనం న్యూస్:అమెరికా సామ్రాజ్యవాదానికి నేడు ఇరాన్ బలవుతోందని, రేపు ఇండియాకూ ఇదే పరిస్థితి వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. అమెరికా ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని, యుద్ధోన్మాదం నశించాలని ప్రపంచశాంతిని కాపాడాలని కోరుతూ అన్నమయ్య జిల్లా శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య సర్కిల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి కేవలం ఇరాన్ కే పరిమితం కాకుండా ప్రపంచాన్ని తీవ్ర ఇబ్బందికి గురిచేసే స్థాయికి చేరుకుంటుందన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. వెంటనే ఈ దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నేడు అమెరికా పలు అబద్ధాలను చెప్పి ప్రపంచ ప్రజానీకాన్ని మభ్యపెట్టి యుద్ధాన్ని మారణహోమాన్ని సమర్థించుకుంటుందని, ట్రంప్ ప్రయత్నాన్ని ప్రపంచ ప్రజలంతా, శాంతికాముకులంతా ఖండించాలని కోరారు. దాడుల్లో చిన్నారులు, విద్యార్థులు, మహిళలు, అమాయక ప్రజలు చనిపోయారని తెలిపారు. దాడి చేయడానికి చెబుతున్న కారణాల్లో ఎక్కడా హేతుబద్దత లేదని, కేవలం ఆయిల్ కోసం, ఆర్థిక, మార్కెట్ ఆధిపత్యం కోసమే దాడులకు దిగిందని తెలిపారు. ఇరాన్ మన దేశానికి చౌకగా ఆయిల్ సరఫరా చేస్తోందని, ఇప్పుడు ఆయిల్ ధరలు పెరిగి దేశంపై పెనుభారం పడుతుందని తెలిపారు. ఆర్థిక, మార్కెట్ ఆధిపత్యం కోసం అమెరికా తెగబడుతుంటే దేశ ప్రధాని మోడీ దీనిని కనీసం ఖండించలేదని తెలిపారు. అన్ని సందర్భాలలో భారతదేశానికి గట్టి మిత్రుడిగా ఉన్న ఇరాన్ పై మరో దేశం దాడి చేసి ధ్వంసం చేస్తుంటే దాన్ని ఖండించాల్సిందిపోయి ఇంతవరకు భారత ప్రధాని నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్, నాగరాజు, మైనారిటీ నాయకులు సైద్ షా వల్లి, నాయుడు, ఉపాధ్యాయ సంఘం నాయకులు జాబీర్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## సోమలలో గిరి వలయం





సోమల మార్చి 3 మనం న్యూస్: సోమల సమీపంలోని నరివేపాని కొండకు పౌర్ణమి సందర్భంగా భక్తులు మంగళ వారం గిరిలయం నిర్వహించారు. నరివేపాని కొండ వద్ద శ్రీనీలా భూదేవి సమేత శ్రీ పరష వెంకటేశ్వర స్వామి ఆలయం వినాయకుడు పార్వతి దేవి సమేత ఈశ్వరుని ఆలయం కలవు. అలాగే కొండపైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది.ఈ ప్రాంతాన్ని బంగారు తిరుత్తణి గా పిలుస్తారు. ప్రతి పౌర్ణమికి గిరి వలయం చేయడానికి సోమల భక్తాదుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం వందలాధి మంది భక్తులు ఆలయాల్లో పూజలు నిర్వహించి కొండ చుట్టూ ఉన్న అష్టదిక్పాలకులకు కర్పూర హారతులు సమర్పించారు. శివనామం మరియు గోవింద నామ స్మరణలు చేస్తూ గిరి వలయం పూర్తి చేశారు. హాజరైన భక్తులందరికీ దాతలు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సోమలకు చెందిన శివ సాయి కోలాట బృందం మరియు భజన బృందం భక్తి పాటలు ఆలాపించారు.అర్చకులు పాగొండ వేణుగోపాల స్వామి, పోలూరి మురళి ఆధ్వర్యంలో తీర్థప్రసాదల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంబేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బీవీ సోమశేఖర్ రాయల్ షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముని వెంకటప్ప మాజీ సర్పంచ్ శ్రీరాములు వైస్ ఎంపీపీ ప్రభాకర లింగయ్య గన్న శ్రీధర్ హరినాథ్ రెడ్డి భాస్కర్ రెడ్డి నడిపి రాయల్ శ్రీకాంత్ రాయల్ రామసిద్ధులు ఎల్ చంద్రశేఖర్ ముని చంద్ర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ ఆలయం మూసివేత.



చౌడేపల్లి మార్చ్ 3 మనం న్యూస్: చంద్రగ్రహణం సందర్భంగా బోయకొండ ఆలయాన్ని మూసివేశారు గ్రహణం మూడు గంటల నుంచి ప్రారంభమవుతుందని కాగా అంతకుముందే ఉదయం 9 గంటలకే మూసివేసినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు మరుసటి రోజున బుధవారం ఆలయ శుద్ధి అమ్మవారి అభిషేకంతో దర్శన భాగ్యం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



శ్రీకాళహస్తి, మార్చి03,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబాసమేత వాయులింగేశ్వరున్ని మంగళవారం SVN బట్టి, జడ్జి, సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజ, అంతరాల దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్,ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి,ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం,ఏపిర్వో రవి,శేఖర్ బాబు,తిరుపతి ప్రోటోకాల్ జడ్జి గురునాథం,ధనుంజయ నాయుడు, స్థానిక కోర్టు ప్రోటోకాల్ జడ్జి శ్రీనివాస నాయక్, కోర్టు పర్యవేక్షకులు రవి పాల్గొన్నారు.

## అతిధులకు ఆహ్వానం

▪ బీసీ నాయకులకు స్వాగత సన్మానం





తిరుపతి మార్చ్ 3 మనం న్యూస్ : తిరుపతిలో నేడు జరుగునున్న హాలో బీసీ చలో తిరుపతి కార్యక్రమానికి అతిథులుగా విచ్చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు లకు తిరుపతికి చెందిన బీసీ నాయకులు ఆ సంఘం రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి జగన్నాథం స్వాగత సన్మానాలు ఏర్పాటు చేశారు. మంగళవారం తిరుపతికి విచ్చేసిన బీసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు అలాగే రాష్ట్ర అధ్యక్షులకు స్థానిక బీసీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం స్వాగతం శుభాకాంక్షలు పనికి దుశాల వాళ్ళతో సన్మానించి రాధాకృష్ణ ఏమంటాను అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ తిరుపతిలో జరుగుతున్న బీసీ సంక్షేమ సంఘం పాటు చేసిన హాలో బిసి చలో తిరుపతి సభకు విచ్చేస్తున్నటువంటి నాయకులకు స్వాగతాల పలికి నేడు జరగనున్న కార్యక్రమంలో బీసీల అభివృద్ధికై అలాగే చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కోసం బీసీ ల ఉన్నత విద్యల కోసం భార్యాభివృద్ధికి పాటుపడుతున్నటువంటి సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నేడు జరగనున్న సమావేశంలో ప్రతి ఒక్కరూ వారి సమస్యలను తెలియజేస్తూ అలాగే పరిసర ప్రాంతాలలోని బీసీ నాయకుల సమస్యలను తెలియజేసి బీసీల అభివృద్ధికై నాయకులు తమ వంతు బాధ్యతగా నేడు ఈ సమావేశంలో పాల్గొని వ్యవహరించాలని పిలుపునిస్తున్న అన్నారు . అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి జనాభా దామాషా లెక్కలలో జన గణమనతోపాటు కులగలను పాటిస్తూ బీసీల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఇందుమూలంగా తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు .

## మాదాల కృష్ణయ్య పార్టీ విధేయత అమోఘం



రామచంద్రాపురం:రామచంద్రాపురం మండలం రాయలచెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదాసు కృష్ణయ్య పార్టీ పట్ల చూపిన విధేయత అమోఘం అని మండల పార్టీ అధ్యక్షులు తిరుమల రెడ్డి అన్నారు. మాదాసు కృష్ణయ్య మృతి చెందారు.తిరుమల రెడ్డి కృష్ణయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కృష్ణయ్య కుమారుడు టిడిపి నాయకుడు మాదాసు మాధవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం తిరుమల రెడ్డి మాట్లాడుతూ 1982 వ సంవత్సరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ సైనికుడిగా టిడిపి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన మాదాసు కృష్ణయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ పట్ల కృష్ణయ్యకు ఎంతో నిబదత ఉండేదని కొనియాడారు. పార్టీ అధికారంలో ఉండినా లేకపోయినా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని చేశారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ ఎస్ నాగభూషణం,మాజీ వార్డ్ మెంబర్ పి రోసి రెడ్డి తదితరులు వున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ ఇఫ్తార్ విందు .

పీలేరు మార్చి 3 మనం న్యూస్: పీలేరు నియోజకవర్గం గండబోయినపల్లి రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టు గ్రామ స్థానికులు శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ అధ్యక్షులు, ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మనం న్యూస్ తో మాట్లాడుతూ రంజాన్ నెలలో అల్లా మీద విశ్వాసంతో ఉపవాసం ఉన్న ప్రతి ముస్లిం సోదరులకు బుధవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు మసీదులో నమాజ్ అనంతరం ఈ విందు పార్టీలకతీతంగా ఏర్పాటు చేసినట్లు ప్రతి ముస్లిం సోదరులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి వాల్మీకిపురం మాజీ ఏఎంసీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి హాజరవు తున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీల ఆక్రమ అరెస్టులకు ఏఐటియూసి నిరసన




చంద్రగిరి, మార్చి 3 మనం న్యూస్ :సమస్యలపై ప్రశ్నించిన అంగన్వాడీ వర్కర్స్‌న్ని ఆర్ధరాత్రి ఆక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని ఏఐటియూసి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కెవై రాజా అన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద మంగళవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్ల అరెస్ట్ నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు తమ న్యాయపరమైన డిమాండ్లు కనీస వేతనం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడం, ఉద్యోగ భద్రత వంటివి అమలు చేయాలని కోరడం నేరమా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం తన పంథాను ఇదేరీతిన కొనసాగిస్తే పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మానగర్ ప్రభుత్వ భూమి కబ్జా కాలేదు....

- ఆ భూమి విద్యావసరాల కోసమే.....
- కొంత మంది కుట్ర దారులు అభివృద్ధికి అడ్డుపడుతున్నారు.. సర్వే నంబర్ 5/1,2, 208/1,2, 209/1,2 లోని 4.21 ప్రభుత్వ భూమి నీ అభివృద్ధి పనులకు వినియోగిస్తాం.... కబ్జాలకు ఎవరూ పాల్పడలేదు..
- తెదేపా నేత రాజశేఖర్ రెడ్డి...



రేణిగుంట మనం మార్చి 3: రేణిగుంట మండలంలోని పద్మానగర్ లో గల 4.20 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందన్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆ భూమిని కేవలం ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నామని జి పాళ్యం టీడీపీ నేత రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం 3వ తేదీ న విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిపై జరుగుతున్న అపోహలను నివృత్తి చేశారు.ఎన్నికల హామీ.. కూటమి ప్రభుత్వ కార్యాచరణ: 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పద్మానగర్ ప్రాంతాన్ని సందర్శించిన ప్పుడు, అక్కడి ప్రభుత్వ భూములు అక్రమాలకు గురవుతున్న విషయాన్ని రాజశేఖర్ రెడ్డి అయన దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ అక్రమాలను తొలగించి పద్మానగర్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వం కొలువుదీరగానే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తహశీల్దార్ తో మాట్లాడి అక్రమ నిర్మాణాలను తొలగించి (డిమాలిష్) ప్రభుత్వ భూమిని స్వాధీనం చేయించారు.స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ 4.20 సెంట్ల భూమిలో పాఠశాల భవనాలను నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు మరియు విద్యాశాఖ అధికారులకు అభ్యర్థనలు పంపడం జరిగింది.తహశీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పద్మానగర్ అభివృద్ధి కోసం, అంగన్వాడి,పాఠశాల నిర్మాణం కోసం ఈ భూమిని కేటాయించినట్లు పేర్కొన్నారు.

**కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు:-**

పద్మానగర్ కాలనీలో ఇప్పటికే సుమారు 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మరో 45 లక్షల రూపాయలతో 60 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. డ్రైనేజీ కాలువలు, స్ట్రీట్ లైట్ల మరమ్మతులు వంటి పనులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.

**విద్యావసరాలు, ఇంటి పట్టాల హామీ:-**

స్కూల్ భవనాల నిర్మాణం: కాలనీలోని 3,000 నిరుపేద కుటుంబాల పిల్లల కోసం, సుమారు 2 కిలోమీటర్ల దూరం నడిచే ఇబ్బంది లేకుండా, ఈ ప్రభుత్వ స్థలంలోనే అంగన్‌వాడీ, మోడల్ స్కూల్స్ నిర్మించాలని అధికారులకు ప్రతిపాదించామన్నారు. కాలనీలో ఎవరైతే అర్హులైన నిరుపేదలు ఉండి, ఇంటి పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారో, వారందరికీ ఇంటి పట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని రాజశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు."మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాకు నేర్పిన నీతి, నిజాయితీతోనే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి చేస్తున్నాం. కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారు" అని రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుర్ర కాలువ విద్య కమిటీ చైర్మన్ సంధ్య, ముత్తయ్య, భాస్కర్, కరీముల్లా, లక్ష్మి, నిరోషా, మంజుల, మహబూబ్ బాషా, ప్రభాకర్, లీలమ్మ, హనుమంతు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజంపేట పార్లమెంటులో

# ఐక్యత చాటిన అధినాయకులకు సర్వత్రా కృతజ్ఞతలు

- ఇదే ఉత్సాహంతో జెండా ఎగురవేస్తాం



మదనపల్లి, మార్చి 3,మనం న్యూస్ : రాజంపేట పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కనీవినీ ఎరుగని రీతిలో ఐక్యతను చాటిన తీరు పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని టీడీపీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు. రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ మరియు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని అంగరంగ వైభవంగా, అత్యంత విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానమని ఆయన తెలిపారు. మదనపల్లెలో జరిగిన ఈ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రె డ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా,పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి , రాజంపేట ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, పుంగనూరు ఇన్‌ఛార్జ్ చల్లా బాబురెడ్డి , రైల్వే కోడూరు ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి , విశ్వనాథ నాయుడు , కెకె చౌదరి , కార్పొరేషన్ చైర్మన్లు నాగేశ్వర నాయుడు, చంద్రశేఖర్ మరియు వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

రాయచోటి నుంచి మదనపల్లె వరకు భారీగా తరలివచ్చిన పార్టీ కుటుంబ సభ్యుల ఉత్సాహం, అభిమానాల వెల్లువ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు. ఈ ఐక్యతే భవిష్యత్ విజయాలకు నాంది అని నమ్ముతున్నాము.మాపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, యువనేత, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని ప్రతి అసెంబ్లీ, మండల, గ్రామ స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలకు అండగా నిలబడతామని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాము.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయడమే కాకుండా, 2029 నాటికి రాజంపేట పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో ఘన విజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నామని, ఇదే ఐక్యత ఇదే ఉత్సాహం రాజంపేటలో మళ్లీ జెండా ఎగురవేద్దామని పిలుపు నిచ్చారు.

# ఈనెల 15న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగ మహోత్సవం...!

- ఈనెల అంకురార్పణ

చంద్రగిరి, మార్చి 3 మనం న్యూస్ :శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 15న తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది.ఈ నేపథ్యంలో మార్చి 14వ తేదీ సాయంత్రం 6 గం.ల నుండి 8 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 15న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/– చెల్లించి టికెట్ కొనుగోలు చేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

### తిరుపతిలో జరిగే ఏ ఐ టి యు సి రాష్ట్ర

# 18 వ మహాసభలను జయప్రదం చేయండి

- వరదయ్యపాలెంలో కర పత్రాలను విడుదల చేసిన నాయకులు



వరదయ్యపాలెం,మార్చి 03,మనం న్యూస్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కండి – చంద్రశేఖర్ రెడ్డి 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి – కార్మిక సమస్యల పరిష్కారంలో రాజీలేదు.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సత్యవేడు నియోజకవర్గ ఆఫీస్ బేరర్స్ సమావేశం కోటేశ్వర రావు అధ్యక్షతన వరదయ్యపాలెంలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు సాగిస్తున్నది ఏఐటియుసి అని 105 సంవత్సరాలుగా భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి ఐక్యపరిచి పోరాటాలకు సన్నద్ధం చేసి అనేక పోరాటాలు చేసి అనేక చట్టాలను సాధించిందని అనేక సంక్షేమ చట్టాలు చేయించిందని 8 గంటల పని విధానం సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కార్మికులకు రక్షణగా అండగా ఉంటూ అనేక పోరాటాలను సాధించిందని అలాంటివ మహాసభలు తిరుపతిలో ఏప్రిల్ మాసంలో నిర్వహించుకోవడం జరుగుతుంది ఈ మహాసభ లలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో ఏఐటియుసి సాగించిన పోరాటాలు చేపట్టిన ఉద్యమాలు సమీక్ష నిర్వహించుకుని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అలాగే నాలుగు లేబర్ కోర్టులకు వ్యతిరేకంగా సాగించాల్సిన పోరాటాలపై భవిష్యత్ పోరాట కార్యక్రమానికి తిరుపతి వేదిక కానున్నదని అలాంటి మహాసభల విజయవంతానికి ఏ ఐ టి యు సి నాయకత్వం కదిలి కృషి చేయాలి అని వారు అన్నారు.అలాగే రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాగుతున్న కార్మిక పోరాటాలకు ఏ ఐ టి యు సి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని అంగన్వాడీ పోరాటానికి జీతాల పెంపు పై సాగిస్తున్న చలో అసెంబ్లీ విజయవంతం అయిందని అక్రమ ధౌర్జన్య దుర్మార్గపు అరెస్టులతో ఉద్యమాలు ఆగమని ప్రభుత్వ పతనం తప్పదని అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బ్రతికి బట్ట కట్టిన పరిస్థితి లేదని అది మరీ ముఖ్యంగా చంద్రబాబు కు బాగా తెలుసునని ఆయన అన్నారు.

అందుకు కార్మిక వర్గం ను చైతన్య పరచాలని ఐక్యపరిచి మిలిటెంట్ పోరాటాలకు శ్రీకారం చుట్టాలని నాలుగు లేబర్ కోట్లు రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం కదిలి రోడ్లపైకి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్రాథమిక వర్గాన్ని చేయాలని ఆయన అన్నారు

రాష్ట్రంలో జరిగే అన్ని పోరాటాలకు సంపూర్ణ మద్దతు సహాయ సహకారాలు అందిస్తుందని అందుకు కార్మిక వర్గం కథలాలని పిలుపునిచ్చారు.అలాగే పంచాయతీ మునిసిపల్ భవన నిర్మాణ కార్మికులు స్కీమ్ వర్కర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సాగిస్తున్న పోరాటాలకు ఏఐటియుసి ప్రత్యక్షంగా పాల్గొంటుందని ఆ పోరాటాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్యవేడు నియోజకవర అధ్యక్ష కార్యదర్శి అన్నా దొ రై చంద్ర ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్ వాణి సుభాష్ ముని చంద్ర కోటేశ్వరరావు సుబ్బు సుధీర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




### ప్రతిష్టాత్మకంగా

## ఏపీఎల్ 2026 సీజన్ 5 నిర్వహణకు ఏర్పాట్లు

- ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం
- సమావేశంలో పాల్గొన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు
- ఏప్రిల్ 25వ తేదీ జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 ఆక్షన్
- జూన్ 3 నుంచి 28వ తేది వరకు జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు

ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజ న్ –5 ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు తెలిపారు. విజయవాడ పటమటలోని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్స్ మీట్ ను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీజన్ లో పాల్గొననున్న 7 జట్ల ఓనర్స్ హాజరై ఏపీఎల్ సీజన్–5 నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓన ర్స్ మీట్ అనంత రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగరావు మాట్లాడుతూ....గత సీజన్ కంటే భిన్నంగా , ఘనంగా ఏపీఎల్ సీజన్–5 ఉంటుందన్నారు. సీజన్ విజయవంతంకు క్రీడాకారులు ఎంత ముఖ్యమో జట్ల యజమానులు కూడా అంతే ముఖ్యమని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ భావిస్తోందన్నారు.గత సీజన్ వరకు మ్యాచ్ లు విశాఖపట్నంకు మాత్రమే పరిమితం కాగా, ఈ సీజన్ లో విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో సైతం మ్యాచ్ లు జరుగుతాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఏపీఎల్ సీజ న్ –5 మ్యాచ్ లు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సీజన్ –5లో మ్యాచ్ లు జరిగేందుకు వీలుగా రూ.35 కోట్లతో మంగళగిరి స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. మ్యాచులు జ రిగే ప్రతి స్టేడియంలోనూ వేలాది మంది కూర్చుని మ్యాచ్ లను చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత సీజన్ లో ఏపీఎల్ సాంగ్ కు విశేష ఆదరణ లభించిందని, ఏపిఎల్ అంటే ప్రతి ఒక్కరికీ తెలిసే వీలు కలిగిందన్నారు.గ్రామీణ స్థాయిలో కూడా క్రికెట్ క్రీడాకారులకు దోహద పడేలా ఈ ఏడాది సీజన్ ఉండబోతోందని తెలిపారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో క్రికెట్ బలపడటానికి ఏపీఎల్ దోహద ప డుతుంద న్నారు.. క్రీడాకారులకు మేలు జరిగేలా క్రీడాకారుల ఆక్షన్ అమౌంట్ ను కూడా రూ.45 లక్షల నుంచి 55 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత సారి కంటే ముందుగానే ఈ దఫా సీజన్ ప్రారంభం అవుతుందని, సీజన్–5 మ్యాచ్ లు జూన్ లో ఉంటాయన్నారు.ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) మాట్లాడుతూ...ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) 2026 సీజన్ ఏ విధంగా విజయవంతంగా నిర్వహించాలననే దానిపై సమావేశం జరిగిందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏపీఎల్ ప్రభావం ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఏర్పాట్లు చేసామని తెలిపారు.గతసారి విశాఖపట్నంకి ఏపీఎల్ పరిమితమైందనీ, ఈసారి ఆ విధంగా కాకుండా విశాఖపట్నం తో పాటుగా రాజధాని అమరావతి ప్రాంతమైన మంగళగిరి, కడప స్టేడియం లలో మ్యాచ్ లు జరుగుతాయని వివరించారు.రానున్న కాలంలో ఏపీఎల్ ప్రధాన కార్యాలయం మంగళగిరి క్రికెట్ స్టేడియం కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఏపీఎల్ సీజన్ మ్యాచ్ ల నిర్వహణకు మంగళగిరి స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామనీ, రెండు నెలల వ్యవధిలో స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. కడప స్టేడియంలో సైతం చిన్నచిన్న పనులు పూర్తిచేసి ఈ సీజన్ ఏపీఎల్ మ్యాచులు అక్కడ జరిగేలా చూస్తామన్నారు.రూరల్ క్రికెట్ అనే నినాదంతో పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఆ క్రమంలో కాకినాడ, భీమవరం , అనంతపురం లలో కూడా క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్లు జరిగేలా స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు తరహాలో విజయవాడ మూలపాడు స్టేడియంను

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈసారి ఏపీఎల్ సీజన్ ప్రిపరేషన్ మ్యాచ్లను సైతం అన్ని ప్రాంతాలలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఏసీఏ కార్యాచరణ రూపొందించిందన్నారు. అందుకు నాందిగా జరుగుతున్న ఏపీఎల్ సీజన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎల్ పై మీడియా అవగాహన కల్పిస్తే గ్రామీణ పేద క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంగళగిరి, కడపలలో కూడా జోనల్ మ్యాచ్ లు కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ...ఏపీఎల్ సీజన్ నిర్వహణ గురించి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 7 టీంల యజమానులతో జరిగిందని తెలిపారు. ఏపీఎల్ సీజన్ విశాఖ, మంగళగిరి, కడప స్టేడియాలలో జరుగుతుందన్నారు. సీజన్లో పాల్గొనే క్రీడాకారుల ఆక్షన్ ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. జూన్ 3వ తేదీ సీజన తొలి మ్యాచ్ మంగళగిరిలో జరుగుతుందన్నారు. జూన్ 28న విశాఖపట్నంలో ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈసారి డొమెస్టిక్ జిల్లా మ్యాచులను రెండు నెలలు ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారుల ఆక్షన్ ఏప్రియల్ 25న ఉంటుందని తెలిపారు. ప్రతిభను క్రీడాకారుల ను ఎంపిక చేసి ఏపీఎల్ నిర్వహిస్తామని, ఈసారి ఏపీఎల్ లో ఐపీఎల్ మ్యాచ్లలో ఆడిన నితీష్ రెడ్డి వంటి వారు కూడా ఓ జట్టులో ఆడతారని తెలిపారు. ఏపీఎల్ పూర్తయ్యే వరకు ప్రతి జట్టుకు రిటైర్డ్ పోలీస్ అధికారిని ఎతిక్ ఆఫీసరా పెడుతున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో .... భీమవరం బుల్స్ టీం ఓనర్ కె. శివనాద్, ఐసీఏ సభ్యులు వైయస్ రంగనాథ్, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంత్ , తుంగభద్ర వారియర్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్ , విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ యజమానులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ సీతారాముల పట్టాభిషేక

## మహోత్సవ శోభాయాత్ర

కర్నూలు నగరంలో పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న 89వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా, శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు యాగ కమిటీ సభ్యులు వాసు దేవయ్య, సాయిరాంలు తెలిపారు.వినాయక ఘాటు నుండి యాగశాల వరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు ఈ మహోత్సవ శోభాయాత్ర ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా కర్నూలు నగరంలోని ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ సంఘాలు సమష్టిగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయగలరని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్రలో భజనలు, నామసంకీర్తనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి కార్యక్రమాలతో ఈ యాత్ర సాగుతుందని తలిపారు. ఈ ధర్మ పరిరక్షణకై సాగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై శ్రీ సీతారాముల పట్టాభిషేక శోభాయాత్రలో భక్తులు వేలాదిగా పాల్గొని శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు శివకోటి చంద్రశేఖర్, శ్రీధర్, రామిరెడ్డి, సుబ్రమణ్యం, రాఘవేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు, నారాయణ, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగోజీరావు, డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, శివ సాయినాథ్,మురళితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.